# వ్యక్తిగత సంబంధాల నైపుణ్యతలు

తరువాత ఏడు పాఠాలు నాయకత్వం యొక్క ప్రాక్టిస్‌కు సంబంధించిన – వాటిలో నాయకులకు అవసరమైన నైపుణ్యతలను అవి పరిచయం చేస్తాయి – వ్యక్తిగత సంబంధాల నైపుణ్యతలు, సమాచార మందించే నైపుణ్యతలు, సలహాలిచ్చే నైపుణ్యతలు, మరియు నిర్వహణకు సంబంధించిన నైపుణ్యతలు.

ఈ పాఠముల యొక్క ప్రాథమిక ప్రతిపాదన ఏమంటే, సంఘ నాయకుడు తాను నింపే పాత్రకు యోగ్యతలుగలవాడై యున్నప్పటికీ, దేవుడు చేయాలని కోరిన విధంగా అతడు పని జరిగించడానికిగాను, అవసరమైన నిపుణతలను అతడింకా పెంచుకోవలసిన లేక మెరుగు పెట్టుకొనవలసిన అవసరత ఉంది. కొందరేమనవచ్చునంటే, "దేవుని వాక్యం ఎలా ఉండమని చెప్పిందో నీవు అలాగున్నట్టయితే, నీవు యింకా ఏ నిపుణతలను నేర్చుకోవాలనే ఆందోళన చెందనక్కరలేదు. సహజంగా ఏమి వస్తుందో నీవు దాన్ని జరిగించు, ప్రతిదీ మేలుగా జరుగుతుంది. ఒక వ్యక్తి కాపరియైనప్పుడు, గొర్రెలను ప్రేమించడంవలనను, వారికి ముందుగా వెళ్లడంవలనను, వారికి సహాయం చేయడం వలనను, తప్పిపోయినప్పుడు వారిని వెదకడం వలనను అతడు మమూలుగానే గొర్రెలను నడిపిస్తాడు." "అదెలా జరిగించాలో" ఎవడైనా నేర్చుకోగలడా? నిపుణతలను గూర్చిన పఠనాన్ని ఎందుకు యిందు చేర్చాలి?

## వ్యక్తిగత సంబంధాల నిపుణతలను పెంచుకోవలసిన అవసరత

### సంఘ నాయకత్వపు స్వభావం

మొదటిది, వారు నడిపించే ఏకైక మార్గాన్నిబట్టి సంఘ నాయకులు వ్యక్తిగత సంబంధాల నిపుణతలను పెంచుకోవలసిన అవసరముంటుంది. యజమానులు, సార్జెంట్లు, లేక క్రీడాకారులకు తర్ఫీదు నిచ్చేవారు నడిపించినట్లయినా, కనీసం తల్లిదండ్రులు నడిపించినట్లయినా, సంఘ నాయకులు నడిపించ వీలుకలిగినట్లయితే, నాయకత్వపు నైపుణ్యతలను[1]

నేర్చుకోవలసిన అవసరం ఉండేది కాదు. "ఏమి చేయాలో  నేను వారికి చెప్తాను," వారు దాన్ని చేస్తారు అని వారు చెప్పవచ్చు. అలాటిది యజమానులు, సార్జెంట్లు, క్రీడాకారులకు తర్ఫీదు నిచ్చేవారు మరియు తల్లిదండ్రుల విషయంలో అది నిజమైయుండవచ్చు గాని, అది సంఘ  నాయకుల విషయంలో నిజం కాదు. తక్కిన నాయకులైతే బహుమానాలు, శిక్షలు అనేవాటి సమ్మేళనంతో తమవెంట వెళ్లేవారిని తమకు లోబడునట్లు చేసికోగలరుకాని, సంఘ నాయకులకు అదే రకమైన కంట్రోలు లేదు.

సంఘంలోని ప్రతిఒక్కరు సంఘంనుండి జీతం పొందుతున్నారనీ, ఆ జీతం ఎంతై యుండాలో, అది కొనసాగింపబడాలో లేదో నిర్ణయించేది సంఘపెద్దల చేతిలో ఉందనుకుందాం. అలాటప్పుడు పెద్దలు సంఘ సభ్యులతో ఏమి అనవచ్చునంటే, "రోగులను, రాని సభ్యులను మీరు దర్శించక పోయినట్లయితే, మీకు జీతం యివ్వబడదు" సభ్యులు తమ్మును గౌరవించే విషయంలోగాని లేదా పనిలో సహాయపడవలెనని అడిగే విషయంలోగాని, పెద్దలు ఆందోళన చెందనక్కరలేదు. ఏమి చేయాలో వారు సభ్యులకు చెప్పవచ్చు, తమకు లోబడ నిరాకరించేవారికి జీతంలేకుండ చేసేలా తమ యిష్టాన్ని చెలామణి చేసికోవచ్చు. కాని సంఘం పనిచేసే విధానం అది కాదు! సంఘపు పనిలో సభ్యులు ఎక్కువ ప్రమేయం కలిగియుండాలని పెద్దలు కోరినట్లయితే, అలా జరిగించునట్లు వీరు వారిని ప్రేమతో వెంటాడాలి. దానికి నాయకత్వపు నిపుణతలు కావలసి వస్తాయి.

పెద్దలు ఉండునట్లు వారు లేఖనానుసారమైన యోగ్యతలు కలిగియున్నందున పెద్దలు తమంతటతామే ఈ నైపుణ్యతలు కలిగియుంటారా? అలా కలిగియుండనవసరం లేదు. పెద్దలు నియమింపబడడానికి యోగ్యతలు అంటే: యోగ్యతలే. అతడు పెద్దగా నియమింపబడకముందు పెద్ద ఏమైయుండాలో అవి వివరిస్తాయి. తన నాయకత్వపు నైపుణ్యాలు పెంచుకొంటూ, సంఘాన్ని ఎక్కువ ఫలభరితంగా నడిపించగల అవకాశాన్ని అవి రద్దుచేయవు. సువార్తికుడుగా యోగ్యత పొందినవాడు ప్రకటించే నేర్పును ఎలా వృద్ధిచేసికోవాలో, అలాగే పెద్దలు తమ పనిలో ఎక్కువ ఫలభరితంగా ఉండడానికి మార్గాలు వెదకుతూ ఉండాలి.

## క్రొత్త నిబంధన ఉపదేశం

రెండవది, సంఘ నాయకులు నాయకత్వపు నిపుణత్వాలను పెంచుకోవాలి, ఎందుకంటే ఆత్మసంబంధమైన ఆశయాలను నెరవేర్చడానికిగాను, పలు క్రొత్త నిబంధన లేఖన భాగాలు ఈ సూత్రంవైపు సూచిస్తున్నాయి.

నాయకులు *"పాములవలె వివేకులై" యుండాలి.* హద్దుమేరలోని ఆనతితో ప్రభువైన యేసు తన పండ్రెండుమందిని పంపుతూ, వారితో ఆయన యిలా అన్నారు, "ఇదిగో తోడేళ్ల మధ్యకు గొర్రెలను పంపినట్టు నేను మిమ్మును పంపుచున్నాను గనుక పాములవలె వివేకులును పావురమువలె నిష్కపటులునైయుండుడి" (మత్తయి10:16;NRSV). "పామువలె వివేకులై" యుండుడి అనడంలో గుప్తమైయున్నదేమంటే, ఆ పన్నిద్దరు దైవ ప్రేరేపణగలవారైనా (మత్తయి 10:19, 20), సాధ్యమైనంత వరకు హింసను తప్పించు కొంటూ, వారి వర్తమానాన్ని అంగీకరించే ఎక్కువమంది శ్రోతలను కనుగొనవలెనని సూచించారు (మత్తయి 10:11–14). దానితో కూడా, తన సంఘము "పెద్దల"చేత నడిపింపబడాలని ఆయన కోరుకున్న

వాస్తవాన్నిబట్టి; వృద్ధులైనవారు, దాదాపు నిర్వచనాన్నిబట్టి, జ్ఞానంగలవారైయుంటారు, సంఘము జ్ఞానవంతులైన నాయకులచేత నడిపింపబడాలని దేవుని కోర్కెయైయుంది. జ్ఞానంగా కార్యం జరిగించడం అంటే, నైపుణ్యంగా పనిచేయడమే.

*నాయకులు యుక్తిగల వారైయుంటానికి నేర్చుకోవాలి.* అన్యాయస్థుడైన గృహనిర్వాహకుని గూర్చిన ఉపమానంలో (లూకా 16:1-9), తన యజమానుని ఆస్తిని దుర్వినియోగం చేసిన గృహనిర్వాహకుని లెక్కచెప్పమనడాన్ని గూర్చిన ఉపమానాన్ని ప్రభువు చెప్పారు. దుష్టుడైన ఆ గృహనిర్వాహకుడు తన స్థితిని దుర్వినియోగం చేసికొని, తన ఉద్యోగంలో నుండి తీసివేయబడిన తరువాత తనకు ఒక స్థానాన్ని అమర్చుకున్నాడు. ఆ ఉపమానాన్ని ప్రభువైన యేసు ఈ మాటలతో ముగించారు:

> ... వెలుగు కుమారులకంటే ఈ యుగపు కుమారులు తమ తరమునుబట్టి చూడగా యుక్తిపరులై యున్నారు. అన్యాయపు సిరివలన మీకు స్నేహితులను సంపాదించుకొనుడి: ఎందుకనగా ఆ సిరి మిమ్మును వదలి పోవునప్పుడు వారు నిత్యమైన నివాసములలో మిమ్మును చేర్చుకొందురని మీతో చెప్పుచున్నాను (లూకా 16:8, 9).

ఈ ఉపమానంలో ప్రభువైన యేసు ఉపదేశించినదేమంటే, తమకు కలిగియున్నవాటిని క్రైస్తవులు జ్ఞానయుక్తంగా లేక "యుక్తిగా" ఉపయోగించాలనేదే. అన్యాయస్థుడైన గృహనిర్వాహకుడు తన యుక్తిని స్వార్థపరమైన ఉద్దేశాలకొరకు వినియోగించు కొనియుండగా, క్రైస్తవుని ఉద్దేశం జనులు రక్షింపబడాలని, మరల జ్ఞానంగా ఉండవలసిన అవసరతను గూర్చి, తమకు కలిగినవాటిని నైపుణ్యంగా వినియోగించాలని ప్రభువు బోధిస్తున్నారు.

*నాయకులు ప్రేమతోకూడిన వెంటాడే సందేశాన్ని ఉపయోగించాలి.* సంఘ నాయకులు సరియైన విషయాలు సరియైన సమయంలో సరియైన విధంగా చెప్పవలసియుంటారు:

> ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యవలెనో అది మీరు తెలిసికొనుటకై *మీ సంభాషణ ఉప్పు వేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపా సహితముగాను ఉండనియ్యుడి* (కొలస్సీ. 4:6 ఒత్తి పలికింది నాది).

> నిర్మలమైన మనస్సాక్షి కలిగినవారై, మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికి సాత్వికముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి, మీ *హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి* (1 పేతురు 3:15; ఒత్తి పలికింది నాది).

> అందువలన...ప్రభువుయొక్క దాసుడు అట్టివారిని సాత్వికముతో శిక్షించుచు, జగడమాడక అందరి యెడల సాధువుగాను బోధింప సమర్థుడుగాను, *కీడును సహించువాడుగాను ఉండవలెను,...* (2 తిమోతి 2:24, 25; ఒత్తి పలికింది నాది).

> ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము,... (ఎఫెసీ. 4:15; ఒత్తి పలికింది నాది).

నాయకులు చెప్పేది మాత్రమే ప్రాముఖ్యమైన ఆలోచన కాదు: వారు దాన్ని ఎలా చెప్పారనేది

కూడా ప్రాముఖ్యమే! కరెక్టుగా, తేటగా, ప్రేమగా, వెంటాడినట్టుగా మాట్లాడడమనేది నైపుణ్యంతో కూడిందే.

*నాయకులు తమకు సాధ్యమైన ప్రతిదానిని ఉపయోగించవలసియుంటారు.* 1 కొరింథీ. 9:19–23లో తనకు చేతనైనంత వరకు ఫలభరితమైన పద్ధతులను ఉపయోగించినట్టు తెలిపాడు:

> యూదులను సంపాదించుకొనుటకు యూదునివలె ఉంటిని. ధర్మశాస్త్రమునకు లోబడిన వారిని సంపాదించుకొనుటకు నేను ధర్మశాస్త్రమునకు లోబడినవాడను కాకపోయినను, ధర్మశాస్త్రమునకు లోబడినవానివలె ఉంటిని. దేవుని విషయమై ధర్మశాస్త్రము లేనివాడను కానుగాని క్రీస్తు విషయమై ధర్మశాస్త్రమునకు లోబడిన వాడను. అయినను ధర్మశాస్త్రము లేనివారిని సంపాదించుకొనుటకు ధర్మశాస్త్రము లేనివానివలె ఉంటిని. బలహీనులను సంపాదించుకొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని. ఏ విధముచేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధములవాడనైయున్నాను (1 కొరింథీ. 9:20–22).

పౌలు తనకున్న "సమస్త విధానాలను" ఉపయోగించియున్నట్టయితే, నేటి సంఘ నాయకులు కూడా అలాగే చేయాలి.

*నాయకులు జాగరూకతతో నిర్మించాలి.* 1 కొరింథీ. 3:5–15లో, పౌలు అపొల్లో వంటివారు కట్టువారైయున్నట్టు పౌలు బోధించాడు (9, 10 వచ.). క్రీస్తే వేయబడిన పునాదియైయుండగా, సంఘ నాయకులు ఏ పునాది మీద "కట్టాలనేది" ప్రశ్నగా మిగిలి యుండలేదు (10, 11 వచ.). రెండింటిలో ఏదో ఒక విధమైన వాటిని ఉపయోగించి మాత్రమే నాయకులు కట్టుబడి చేస్తారు: (1) బంగారు, వెండి, వెలగల రాళ్లనైనా వారు ఉపయోగించాలి, లేదా (2) కర్ర, గడ్డి, కొయ్యకాలు (12 వ.) అనేవియైనా ఉపయోగించాలి. కొంతవరకు, తన కట్టడంలో ఎలాటి మెటీరియల్స్ తాను పెట్టబోతున్నాడో కట్టువాడే తీర్మానించుతాడు. ప్రతి కట్టడానికి పరీక్షించే దినం ఒకటి వస్తుంది, అప్పుడు కట్టువాని పనిని అగ్ని పరీక్షిస్తుంది (13 వ.). కర్ర, గడ్డి, కొయ్యకాలు అగ్నిచే కాల్చి వేయబడతాయి; బంగారు, వెండి, వెలగలరాళ్లు నిలుస్తాయి. పౌలు వర్ణించిన ఈ పరీక్ష దినము, ఒత్తిడి, హింస, శ్రమ అనేది. ప్రతి స్థానిక సంఘం కాలక్రమంలో అలాటి పరీక్ష సమయాన్ని ఎదుర్కొంటుంది.

కట్టినవాని పునాది నిలిచిన యెడల, అతడు జీతం పుచ్చుకొంటాడు (14 వ.). తన పని వ్యర్థం కాలేదని తెలిసికొనేదానికంటే పనివాడు పొందే ఎక్కువైన జీతం మరేదీలేదు–తాను కట్టిన సంఘము నిలిచింది వృద్ధిచెందింది. పని నిలిచియుండనట్టయితే, కట్టేవాడు నష్టపోతాడుగాని అతడు రక్షింపబడతాడు (15 వ.). నష్టపోయాననే ఫీలింగుతో ఊహించి తాను కట్టడానికి సహాయపడిన సంఘం కష్టమనే తుఫాను వచ్చి కూలద్రోసింది, ఆ సంఘం యిక మీదట లేదు అనేది తీరని నష్టమే, అయినా, దేవుని చిత్తం జరిగించడంలో కట్టేవాడు తాను చేయగలిగినదంతా చేసియున్నట్టయితే, అతడు నశించిపోడు; తాను మార్చినవారు నమ్మకంగా కొనసాగుతున్నారు లేక తాను స్థాపించిన సంఘం నిలిచి కొనసాగుతుందనే దాని మీద అతని రక్షణ ఆధారపడియుండదు.

అప్పుడు కట్టేవాడు – సంఘ నాయకుడు ఏమి చేయాలి? "కట్టే ప్రతివాడు ఎలా కట్టాలనుకుంటాడో దాన్ని శ్రద్ధగా ఎన్నుకోవాలి." లేదా, "ప్రతివాడు దానిమీద ఏలాగు

కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను" (10 వ.; KJV). జాగ్రత్తగా కట్టాలనే సవ్వాలు నైపుణ్యంగా పని చేయాలనే సవ్వాలే! సంఘ నాయకులు నాయకత్వానికి సంబంధించిన నిపుణతలను నేర్చుకోవాలి.

## నిపుణతలను పెంచుకొనడం

సంఘ నాయకులు యితరులతో సర్దుకుపోవాలి. వారు చేపట్టిన "పదవికి" వారు అర్హతగలవారైనను, ఫలభరితంగా వారి పనిని నిర్వహించడానికిగాను, వారు యింకా "ప్రజల చాతుర్యాలను" నేర్చుకొనవలసియుంటుంది. తరచుగా, రైటు లేక తప్పు అనే ప్రశ్నలుకాదు, జనుల మధ్య ఉన్న వ్యత్యాసాలే సంఘంలో సమస్యలను కలిగిస్తాయి. పైగా, ఒక నాయకుడు సిద్ధాంతరీత్యా నీతిమంతుడే కావచ్చు, బోధకు సంబంధించి సరియైన వ్యక్తియే అయ్యుండవచ్చు, ప్రజలతో ఎలా మసలుకోవాలో అనే సామర్థ్యం లోపించినప్పుడు, అతడింకా ఫలభరితుడైన నాయకుడుకాదు.

మంచి వ్యక్తిగత సంబంధ బాంధవ్యాలను సంఘ నాయకుడు ఎలా పెంచుకోగలడు?

### ప్రజలందరియందు ఆసక్తి చూపడంవలన

సంఘ నాయకులు "ప్రజల బిజినెస్"లో ఉంటారు. సంఘంలోను వెలుపటను వారు యితరుల యెడల అధికమైన ఆసక్తిని, ఈ ఆర్టికల్‌లో ఉదహరించినట్లు చూపించాలి:

> "నీవు ఎంతగా లక్ష్యపెట్టతావో వారు ఎరిగేవరకు, నీవెంత ఎరుగుదువో ఎవడూ లక్ష్యపెట్టడు." ... మనం తరచుగా జ్ఞానంలో బారుగాను మరియు దయలో కురచగాను, సిద్ధాంతంపై కరెక్టుగాను, స్వభావంలో అభ్యంతర కారణంగాను ఉంటాం! బస్సులు, బడ్జెటులు, మరియు బిల్డింగ్స్ కొరకుగాని, లేక కార్పెట్స్, కూలింగ్ మరియు కమిటీస్ కొరకుగాని ప్రభువైన యేసు మృతిపొందియుండలేదని మనమందరం జ్ఞాపకం ఉంచుకొంటే మనమందరం మంచి వారమౌతాం. ఆయన ప్రజల కొరకు మృతినొందారు!
>
> ప్రజలతో పనిచేయడానికి యిక్కడ కొన్ని సామాన్య జ్ఞానానికి సంబంధించిన రూల్సు యివ్వబడ్డాయి:
>
> 1. జనులతో మాట్లాడు! సంతోషంగా వందనాలు చెప్పేలాంటి సొగసైనది మరేదీలేదు!
> 2. జనులకు చిరునవ్వులొలకించు! చిరునవ్వు అనేది అంతర్జాతీయ భాష. విరుచుకొని మీదపడడానికి 72 కండరాలు కావాలి, కాని చిరునవ్వుకో 14 కండరాలే చాలు. మరియు అది లాభాలను పోసికొంటుంది.
> 3. ప్రజలను మర్యాదగా పిలువు! "స్నేహితులకు పేరుపేరున వందనాలు చెప్పు" (3 యోహాను 14).
> 4. స్నేహ భావంతో ఉండి సహాయపడు! స్నేహితులను సంపాదించు కొనడానికి శ్రేష్ఠమైన మార్గం స్నేహంగా ఉండడమే. "యేసు పాపుల స్నేహితుడు" (లూకా 7:34).
> 5. నీ ప్రేమకు త్రాళ్లను జతచేయకు! ఇలా అయితే... "నేను నిన్ను ప్రేమిస్తా" ననకు యేసు ప్రేమించారు "ఎందుకంటే." (ప్రతిమనిషి దేవుని స్వరూపములో

చేయబడి, దేవునిచే (ప్రేమించబడతాడు) (ఆ వ్యక్తి యొక్క పాపము, దుష్టత్వము) "ఉన్నప్పటికిని."

6. యథార్థంగా ప్రజలయందు ఆసక్తి కలిగియుండు! "వారని" నీవు గుర్తుచేసి కొన్నట్టయితే, వారు కొంత విలువైన వారైయున్నట్లయితే ప్రజలను మర్యాదగా చూడడం సులభం.
7. ఘనపరచడంలో ఉదార స్వభావము కలిగియుండు! "గొప్పవారయ్యేలా" అక్షరార్థంగా నీవు ప్రజలను ఘనపరచవచ్చు.
8. ఇతరుల యొక్క ఫీలింగ్సును గూర్చి ఆలోచన కలిగియుండు. "ఇతరులు నీకు ఏమి చేయవలెనని నీవు కోరతావో, నీవు దానిని వారికి చేయుము" అనే సువర్ణ సూత్రాన్ని అమలుపరచు.
9. ఇతరుల అభిప్రాయాలను యోచించు! వితర్కానికి మూడు కోణాలు ఉండవచ్చు: నీది, యితరులది, మరియు సరియైనది.
10. పరిచర్యకు మెలకువగా ఉండు! సేవకులు, యిచ్చువారే, గొప్పతనానికి వెళ్లే మార్గంలో ఉన్నారు (మత్తయి 20:26)....

సిద్ధాంత పరంగాను, నిర్వహణ విషయంలో బలంగాను, పరిచర్యలో ధనికులుగాను ఉండాలనే మన ప్రయాసల్లో, లోకంలో ఉన్న అతిశ్రేష్ఠమైన "ప్రజల"తో మనం పని కలిగియున్నామని మరచిపోకూడదు. భద్రంగా చేపట్టు ... ప్రార్థనతో చేపట్టు.[2]

సంఘ నాయకులు బడ్జట్టులోను లెక్కలలోను ఎంతగా మునిగిపోవచ్చునంటే, ఆ బడ్జట్టు, లెక్కలు అని వాటిచే ప్రాతినిథ్యమియ్యబడిన ప్రజలనే వారు మరచిపోవచ్చు. సంఘ నాయకులు నిజంగానే "ప్రజల బిజినెస్" లో ఉన్నారు.

## తమ్మును తాము పెంపొందించుకోవాలి

ఇతరులతో సర్దుకొని పోవడంలో, బహుశా, సంఘ నాయకులు ఎదుర్కొనే మహా గొప్ప శత్రువు. తామే అయ్యుండవచ్చు. "బ్రదర్ జోన్సు కొంచెం మార్చుకుంటే నేను అతనితో సర్దుకుపోగలను" అని జనులు ఆలోచించే ఉద్దేశం కలిగియుంటారు. బ్రదర్ జోన్సుతో గాని – మరి యింకా ఎవరితోనైనా సంఘ నాయకులు సర్దుకుని పోవాలంటే – వారికున్న ఏకైక నిరీక్షణ తమ్మును మార్చుకొనడంలో ఉంది. అవసరమైన మార్పులు చేసికొనడానికి, పెద్దలకు రెండు సంగతులు అవసరమైయుంటాయి:

1. "*తమకు తామే అయ్యుండడానికి తీర్మానించుకోవాలి.*" ఒకని మరొకడు మొత్తంలో అనుకరింపకూడదు. వేలిముద్రలు ఎలాటివో నాయకులు అలాటి వ్యక్తులైయుండాలి. వారు ఏదికాదో అలా ఉండగోరితే (ఉదా: సిగ్గుపడుతూ రిజర్వుడ్ ఉండేవాడు మనుష్యులతో బహు చొరవుగా ఉండేవాడిలా కన్పించితే) అది నిజవ్యక్తిత్వమని జనులు అనుకోరు. క్రొత్త నిబంధనలో పౌలు, పేతురు, బర్నబా, అంద్రెయ, తోమా అనేవారు ఒకరికి ఒకరు వేరైన వ్యక్తిత్వాలు గలవారే, అయినా వారందరు దేవుని ఆనందింప జేస్తుండేవారు. నేడు ఆయనను ఆనందింపజేయడానికి నాయకులందరు ఒకే విధంగా ఉండనవసరం లేదు.
2. వారే తమకు "*శ్రేష్ఠమైన వారలైయుండాలి.*" వ్యక్తిత్వపు హద్దులలో, "క్రీస్తునకు కలిగిన

సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత" కలవారయ్యేలా ఎదగడానికి స్థలముంది (ఎఫెసీ. 4:13). అలా ఎదగడానికి శ్రేష్ఠమైన మార్గము క్రైస్తవ గుణగణాలను పెంపొందించు కొనడమే మార్గం. 1 కొరింథీ.13:4–7, గలతీ. 5:22, 23, లేదా, లేక 2 పేతురు1:5–7ల్లో చెప్పబడిన గుణగణాలను నాయకుడు కలిగియున్నట్టయితే, యితరులు అతన్ని యిష్టపడడం అనుసరించడం సులభం. కొన్నిసార్లు చిన్న వ్యక్తిత్వపు లక్షణం అనేది శీలం యొక్క లోపంగా బయలుపడవచ్చు. ఉదాహరణకు, "ఇతరులకు వందనాలు చెప్పడానికి గాని, లేక యితరుల క్షేమ సమాచారాన్ని విచారించడానికిగాని లేక వారి కష్టాలను వినడానికిగాని నా వ్యక్తిత్వం అంగీకరించదని" ఒకడు చెప్పి నట్లయితే, అది అతని వ్యక్తిత్వపు సమస్య కాదుగాని ప్రేమించడానికి లక్ష్యపెట్టడానికి అతనికి మనస్సులేకనే అలా అంటాడు.

## ఇతరులతో కలిసి మెలిసియుండడం

"కాపరికి ఉండే ఒక లక్షణమేమంటే, అతడు గొర్రెలతో నివసిస్తాడు; గొర్రెలవలె వాసన కొట్టే వరకు అతడు వారితో జీవిస్తాడు" అని ఒక వ్యక్తి అన్నాడు. తాము నడిపించేవారితో సంఘ నాయకులు కాలం గడపవలసియుంటుంది. గొర్రెలతో ఉండకుండ దేవుని మందను అతడు నిజంగా ఎలా కాయగలడో ఊహించడం కష్టంగా ఉంటుంది. సంఘ నాయకుడు సభ్యులతో కూడా ఉంటున్నట్టయితే రెండు ఫలితాలు వెంటాడతాయి.

*మొదటిది, అతడు స్థానిక సంఘాన్ని అధికంగా ఎరుగుతాడు.* వారి అవసరతలేమో ఎరుగునట్టుగా నాయకుడు వారితో కలిసియుండకపోతే, స్థానిక సంఘాన్ని ఎలా నడిపించాలో ఎరగడం కష్టమౌతుంది. వ్యక్తులయొక్క పేర్లతో, వారి వ్యక్తిగతమైన చరిత్రలను, వ్యక్తిగత సమస్యలను ఎరిగేవరకు వారితో సమయాన్ని గడపలేని నాయకుడు, వారిని నడిపించే హక్కును సంపాదించుకోలేడు.

*రెండవది, ఎక్కువ ప్రాముఖ్యమయ్యింది కావచ్చు, తానెవరో వారిని తెలిసికోనిస్తాడు.* కాపరిని వారు బాగుగా ఎరిగినప్పుడు మాత్రమే, గొర్రెలు యిష్టపూర్వకంగా అతని వెంబడించే వీలుంటుంది. గనుక, నాయకులు యితరులకు తమ్మునుతాము ఓపెన్ చేసికోవలసి యుంటుంది. ఇలా చేయడానికి నాయకులు వెనుకాడవచ్చు. మాదిరిచే వారు నడిపించే వారుగా ఉండాలని వారు ఎదురు చూడబడతారు. వారి అపరిపూర్ణతలు యితరులు కనుగొన్నట్టయితే, వేషధారులుగా ఎంచి సంఘం వారిని తిరస్కరించుతుందనిన్నీ తమ నమ్మదగిన స్థితిని వారు కోల్పోతారనిన్నీ, సభ్యులు వారిని వెంబడించడానికి నిరాకరిస్తారనిన్నీ వారు తరచుగా భయపడుట కద్దు. అయినప్పటికీ, నీ "నిజ స్వరూపం" యితరులను ఎరుగనివ్వడం తగిన రిస్కే. తమ్మునుతాము ఎరుకపరచుకున్న నాయకులను సంఘ సభ్యులు అభినందిస్తారు.

## ఇతరుల యెడల అక్కరను, లక్షపెట్టుటను చూపుట

అనేక "మానవ సంబంధాల రూల్సుల" కు విలువ ఉండగా, వ్యక్తిగతమైన బాంధవ్యాలను గూర్చిన అతి శ్రేష్ఠమైన "రూల్‌బుక్" బైబిలే. నాయకులు, ప్రేమగల, దయగల, స్వార్థరహితులై

సేవకులై యున్నట్టయితే, యితరులతో బహుశా వారు బాగా సర్దుకుపోతారు. నీవు లక్ష్యపెట్టుతున్నావని చూపడం అతి[ప్రాముఖ్యమైన సలహా అయ్యుండవచ్చు. సంఘ నాయకులు తమ మందను [ప్రేమిస్తారు, కాని కొన్నిసార్లు వారు తమ [ప్రేమను చూపరు సరిగదా. కనీసం [ప్రేమను వ్యక్తపరచరు. [ప్రేమ [ప్రదర్శింపబడక పోయినట్టయితే, దాన్ని [గహించే దానికి లేక అభినందించే వీలులేకయే పోవచ్చు! "The Hawthorne Effect" అనే ఒక వ్యాసంలో, *Action* అనే వార పత్రికయందు ఈ [క్రింది ఉదాహరణ ఉంది:

> ఒక పెద్ద ఫ్యాక్టరీ డిపార్ట్‌మెంటునుండి వారు చేసిన వాటిమీద ఆయా రకాలైన వర్కింగ్ కండిషన్సును పరీక్షించడానికి ఆరుగురు స్త్రీలు ఎన్నిక చేయబడ్డారు. వారి వర్కింగ్ కండిషన్స్‌లో, ఒక్కొక్కొటి ఒక్కోసారి చొప్పున పది మార్పులు చేయబడ్డాయి. కంపెనీకు ఆశ్చర్యం కలిగేలా, వారు ఉపయోగించిన మార్పుల స్వభావం ఎలాటిదైనా, ప్రతి మార్పుతో తయారు చేయబడింది మెరుగుగా ఉంది.
>
> అలాటి పరిస్థితి ఆ విధంగా ఎలా పని చేయగలిగింది? అలా ఎందుకయ్యిందో నాల్గు మంచి కారణాలు తీర్మానించబడ్డాయి: (1) వారు ప్రత్యేకమైన వారు అన్నట్టు వారు ఫీల్ అయ్యేలా చేయబడ్డారు. (2) వారు బహు బాగా ట్రీట్ చేయబడ్డారు. (3) వారికి ఎక్కువ శ్రద్ధను చూపబడింది. (4) వారి ప్రయోజనం కొరకు మార్పులు చేయబడుతున్నట్టు వారు ఎరిగియున్నారు.

మరోవిధంగా చెప్పాలంటే, "వారేదో [ప్రత్యేకమైనట్టు" [ప్రజలు [గహించి, బహు బాగా ట్రీట్ చేయబడినట్టు [ప్రజలు గుర్తించినప్పుడు, ఎక్కువ [శద్ధ వారికి చూపబడినప్పుడు, పెద్దల హృదయాల్లో వీరి [ప్రయోజనమే ఉన్నట్టు జనులు [గహించినప్పుడు, కేవలం కొద్ది లేక సహజమైన మార్పులు సహితం (సంఘం) ఏమి చేయవలసి వస్తుందో దానికే కష్టపడి చేసేలా [ప్రోత్సహింపబడుతుంది. ఈ పాఠాన్ని వ్యాపారాలు, పాఠశాలలు, భార్యభర్తలు, తల్లిదం[డులు, సంఘ నాయకులు అందరు నేర్చుకోవలసియుంటుంది!

ఈ సలహాకును "how to win friends and influence people"? అని Dale Carnegie యిచ్చిన సలహాకును ఏమైనా వ్యత్యాసముందా? *ఉద్దేశం కలిగించడంలో వ్యత్యాసముంది: సంఘ నాయకులు [ప్రజలను బాగా ట్రీట్ చేస్తారు. ఎందుకంటే అలా చేయడం మంచిది గనుక, అది వారిమీద కం[ట్రోల్ సంపాదించుకొనడం కాదు – వారివలన మేలు పొందడానికి అంతకంటే కాదు.* నాయకుల గురి స్వ[ప్రయోజనం కాదు, యితరులకు మేలు చేయడం. [క్రైస్తవులు యితరులకు మేలు చేయడంలోని ఉద్దేశం [క్రీస్తు యొక్క మాదిరిని అనుసరించడమే (అపొ. 10:38), దాన్ని బట్టి యితరుల ఆత్మలు రక్షింపబడాలని, [ప్రభువు యొక్క సంఘం వర్ధిల్లాలని, ఎదగాలని. [క్రైస్తవులు మేలు చేసేది పేరు తమకొరకు సంపాదించుకొనడానికిగాని, లేదా లాభం సంపాదించుకొనడానికి కాదు.

## ఇతరులకు అనుగుణ్యంగా ఉండ నేర్చుకొనడం

సంఘంలో తలెత్తే నాయకత్వపు సమస్యల్లో ఎక్కువ భాగం "వ్యక్తిత్వపు సమస్యలకు" సంబంధించినవే, (డాక్ట్రిన్) బోధకు సంబంధించినవి కావు. జనులు వ్యత్యాసమైనవారు!

వ్యత్యాసమైన వ్యక్తిత్వాలు, సామాజిక – ఆర్థిక తరగతులు, వ్యత్యాసమైన వయస్సులు, ఆయా కుటుంబ పూర్వచరిత్రలు లేఖనాలను వ్యత్యాసంగా సమీపించడం వగైరాలను బట్టి జనులు వ్యత్యాసమైన వారైయుంటారు.

కొంతవరకు, సంఘంలో నాయకులు సభ్యులు అనే వారి మధ్య నాగరికత వ్యత్యాసాలనే సమస్యను దేవుడు తన వాక్యమందు పరిష్కరించారు. పరిచర్య చేసే మనుష్యులు ఎట్టివారై యుండాలి, వారు సేవ చేయవలసిన విధానమేది అనే వాటిని ఆయన నిర్దిష్టంగా తెలియజేశారు. నిజముగా అర్హులైన పెద్దలు పరిచర్యచేసే నాయకులుగా నాగరికత వ్యాత్యాసాలవలన వచ్చే సమస్యలను అరికట్టుతారు. స్థానిక సంఘ సభ్యులలోనుండే నాయకులు (పెద్దలు) ఏర్పరచుకో బడవలసియుంది. స్థానిక సంఘం యొక్క నాగరికతలో దాదాపు భాగమైయుండే వీలుంటుంది. అందువలన, నాయకులకు సభ్యులకు మధ్య ఏర్పడగల సంఘర్షణ తక్కువయ్యే అవకాశముంది.

వ్యత్యాసాలనుబట్టి సమస్యలు వచ్చే అవకాశం యింకా ఉంది. సంఘంలోని ఎక్కువమంది సభ్యులకంటే నాయకులు నాగరికంగా ఒక అడుగు వేరుగా ఉండవచ్చు. నాయకులు విద్యావంతులై, అనుసరించేవారు విద్యలేనివారై యుండవచ్చు. అతడు పట్టణం, వీరు పల్లే; అతడు ఉత్తరపువాడు, వీరు దక్షిణాదివారై; అతడు కర్మాగారం, వారు వ్యవసాయదారులు కావచ్చు. దీనికితోడు నాయకునినుండి వేరొక నాయకుని నాయకులనుండి సభ్యులను కూడా వ్యక్తిత్వపు వ్యత్యాసాలు వేరుచేయవచ్చు. క్షేమకరమైన దినాలోస్తాయని కొందరనుకొంటారు. దానికి వ్యతిరేకంగా మరికొందరనుకుంటారు. కొందరు డబ్బు దాచేవారుంటారు, కొందరుఖర్చు పెట్టేవారుంటారు; కొందరుసిగ్గపడే వారుంటారు, మరికొందరు అందరితో సరదాగా ఉండేవారుంటారు. అలాటి నాగరికపు వ్యత్యాసాలు అంత ప్రాముఖ్యమైనవిగా కనబడకపోవచ్చు, అయితే తరచుగా సంఘ సమస్యల హృదయంలో అవి ఉంటాయి.

అలాటి వ్యత్యాసాలను సంఘనాయకులు ఎలా డీల్ చేయగలరు? దైవ భక్తిగల నాయకుడు విశ్వాసానికి సంబంధించిన వాటిని మార్చడానికి చోటివ్వడు! అయినా, క్రైస్తవ స్వాతంత్ర్యం ప్రశ్నల విషయంలో రాజీచేయడానికి చూస్తాడు. అలా చేయడం వలన సంఘ అభివృద్ధిని ప్రోత్సహించుతాడు. తాను ఎవరి మధ్య జీవించుతూ పని చేస్తున్నాడో వారికి అనుగుణ్యంగా మార్చుకొంటాడు. కొందరిని "రక్షింపవలెనని," పౌలువలె "అందరికి అన్ని విధముల వాడైయుండెను" (1 కొరింథీ. 9:22). పరలోకమును వీడి భూమిమీదికి వచ్చారో ఆ ప్రభువు సంపూర్ణంగా వారివంటివాడైన ఆయన మాదిరిని అతడు తీసికొంటాడు.

> కావున ప్రజల పాపములకు పరిహారము కలుగుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునుగల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్ని విషయములలో ఆయన తన సహోదరులవంటివాడు కావలసివచ్చెను. తాను శోధింపబడి శ్రమనుపొందెను గనుక శోధింపబడినవారికి సహాయము చేయగలవాడైయుండెను. (హెబ్రీ. 2:17, 18; 4:15 ను కూడా చూడు).

తనకు యితరులకు మధ్య ఉన్న తేడా మొత్తానికి సంఘ నాయకుడు వంతెన కట్టలేకపోవచ్చు, కాని అలా చేయడానికి అతడెంత ఎక్కువగా విజయం సాధిస్తాడో, అంత

నేర్పుగా వారిని నడిపించగలుగుతాడు. దానికి భిన్నంగా, మరొకరి దృష్టితో విషయాన్ని చూడలేక పోయినట్లయితే, తనకు తేడా ఉన్నవారిని దాదాపు అతడు నడిపించలేకపోవచ్చు.

## ముగింపు

తానేమైయున్నట్టు గ్రహింపబడ్డాడో దాన్ని బట్టి వక్త ఆకర్షిస్తూ ఉంటాడు. ఇలా కార్యాన్ని నడపడాన్ని "ఎథికల్ పెర్సుఏషన్" అని అంటారు. ఉపన్యాసకుడు మంచి ప్రవర్తనగలవాడై యుండాలని ప్రాచీన సిద్ధాంతులు గుర్తించారు. "మంచి వ్యక్తి మాట్లాడుటలో నేర్పరి" అని Quintilian వక్తను నిర్వచించాడు.[3] ఉపన్యాసకుడు "మంచి మనిషిగా" గుర్తించబడడం అంత ప్రాముఖ్యం. కొన్ని సార్లు సంఘ నాయకులకు మంచి శీలం ఉంటుంది. కాని వ్యక్తిత్వంలో ఉన్న వింతైన గుణం ఆ వాస్తవాన్ని గుర్తించడానికి యితరులకు వీలుకలిగించదు. ప్రాథమికంగా వారు మాదిరి ద్వారాను, ఉపదేశము, ప్రేమతో వెంటాడడం అనేవాటి ద్వారాను నడిపించేవారు గనుక సాధ్యమైనంతవరకు వ్యక్తిత్వంలోని ఆ వింతైన గుణగణాలను దూరపరచుకొంటూ, యితరులతో పెట్టుకొనే సంబంధపు నైపుణ్యాలను నేర్చుకొంటూ, కేవలం మంచివారై యుండడం మాత్రమేగాక, వెంటాడుటకు తగినట్టి మంచివారుగా నాయకులు గ్రహింపబడవలసియుంటారు.

సూచనలు

[1]"సేవకుని నాయకత్వం" యితర పరిధుల్లో కూడ ఫలభరితంగా ఉంటుంది – పనివద్ద మరియు గృహంలో, ఉదాహరణకు.
[2]Marvin Phillips, "Remember That You Are in 'The People Business,'" *The Challenger*, 7th and Poplar Church of Christ, Murray, Ky. (16 February 1983). [3]Lew Sarett and William Trufant Foster, *Basic Principles of Speech*, rev. ed. (Boston: Houghton Mifflin Co., 1946), 26.